**ఒమన్ విదేశీ వ్యవహారాల బాధ్యతలు వహిస్తున్న మంత్రి భారత్ కు అధికార పర్యటన**

**(2-3 ఏప్రిల్, 2017)**

మార్చ్ 30, 2017

గౌరవనీయురాలైన భారత విదేశీ వ్యవహారాల మంత్రి, శ్రీమతి సుష్మా స్వరాజ్ ఆహ్వానం మేరకు, ఒమన్ సుల్తానత్ లో విదేశీ వ్యవహారాల బాధ్యతలు వహిస్తున్న మంత్రివర్యులు HE Mr యౌసుఫ్ బిన్ అలవి బిన్ అబ్దుల్లా 2-3 ఏప్రిల్ 2017 లలో భారత్ కు అధికార పర్యటన పై రానున్నారు.

ఒమన్ తో భారత్ యొక్క దగ్గరి మరియు స్నేహపూర్వక బంధాలు చారిత్రాత్మక ఇరు ప్రజల మధ్య సంబంధాలపై ఆధారపడి వున్నాయి మరియు నిరంతర ఉన్నతస్థాయి రాకపోకలతో నిండి వున్నాయి. విదేశీ వ్యవహారాల బాధ్యతలు వహిస్తున్న ఒమని మంత్రి ఇంత క్రితం ఫిబ్రవరి మరియు జూన్ 2014 లలో భారత్ విచ్చేశారు. దానికి ప్రతిగా EAM శ్రీమతి సుష్మా స్వరాజ్ 17-18 ఫిబ్రవరి 2015 లలో ఒమన్ సుల్తానేట్ లో పర్యటించారు.

2015-16 లో US$ 3.86 బిలియన్లకు పైగా ద్వైపాక్షిక వాణిజ్యం తో ఒమన్ భారత్ కు గల్ఫ్ ప్రాంతములో ముఖ్యమైన వాణిజ్య భాగస్వామి. ఒమన్ యొక్క పురోగతి మరియు అభివృద్ధి కై అక్కడ నివాసముంటున్న 688,000 మంది భారతీయుల సేవ బాగా గుర్తించబడింది మరియు మెచ్చుకోబడింది.

రాబోయే పర్యటనలో, ఇరు పక్షాలు ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు పరస్పర ఆసక్తి కలిగిన ఇతర అంశాలు చర్చిస్తారు.

న్యూ ఢిల్లీ
మార్చ్ 30, 2017